జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

సోమవారం | 11 | మే | 2026 ◆ పేజీలు : 3




## నూతన బస్సు సర్వీస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు

- చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి



**చింతకాని మే10 ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు :** తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు చొరవతో.. చింతకాని మండల ముదిగొండ ప్రజలు బస్ సౌకర్యంతో లేక ఇబ్బందిలో పడుతున్న తరుణంలో అంబటి వెంకటేశ్వరరావు మల్లు భట్టి విక్రమార్క కు తెలియజేయడంతో వారు సానుకూలంగా స్పందించి రేపు అనగా 11-05-2026 అనగా సోమవారం నుంచి ఈ గ్రామాల మీదిగా బస్ సౌకర్యం కల్పించారు. ఖమ్మం నుంచి వయ నాగులవంచ మీదిగా రైల్వే కాలనీ,రాంపురం మీదుగా వయా బోనకల్ చేరుకోనున్నది.మరియు ఖమ్మం,వయా పందిళ్ళపల్లి, కొత్త రోడ్డు మీదుగా మత్కేపల్లి గంధసిరి,మీదిగా ఖమ్మం చేరుకోనున్నది. ఈ పరిసర ప్రాంతాలు ప్రజలుఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని .




# తాలు పేరుతో ఎలాంటి కోతలు విధించొద్దు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి
- రైస్ మిల్లర్లు ధాన్యం స్వీకరణలో సహకరించాలి.
- కొనుగోళ్ల వేగం పెంచేందుకు హమాలీల సంఖ్యను పెంచాలి.
- నాణ్యతపై సందేహాలుంటే ముందుగా డీఎస్వోకు సమాచారం ఇవ్వాలి.
- ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి చేసుకునే సమయంలో "తాలు" పేరుతో ఎలాంటి కోతలు విధించొద్దని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు,మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "తాలు" పేరుతో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించరాదని స్పష్టం చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిర్దిష్ట కారణాలు లేకుండా తిరస్కరించ వద్దని సూచించారు.ఏదైనా ధాన్యం ఎఫ్.ఏ.క్యూ. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేదని భావించిన పక్షంలో, వెంటనే జిల్లా పౌర సరఫరాల అధికారికి (డీఎస్వో)సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సమాచారం అందిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో కూడిన సాంకేతిక సహాయ కమిటీని రైస్ మిల్లులకు

మిగతా 2 లో...

## కల్లూరు మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



**కల్లూరు, మే 10 : ప్రజా జ్యోతి** సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ శనివారం కల్లూరు మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చెన్నూరులో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి నూతనంగా ఏర్పాటు చేసిన ఏసీ కోళ్ల ఫారమ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించే ఇలాంటి యూనిట్లు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. అనంతరం తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అదే గ్రామంలో జరిగిన ఓనిల అలంకరణ వేడుకతో పాటు పలు వివాహ వేడుకలకు హాజరై

మిగతా 2 లో...

## మధిర లో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మధిరలో సుడిగాలి పర్యటన చేశారు. పర్యటనలో భాగంగా ముందుగా జిలుగుమాడు లోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మధిర లోని సిద్దినేనిగూడెం సొసైటీ చైర్మన్ కటికల సీతారామి రెడ్డి సతీమణి కి

మిగతా 2 లో...



## నవశకం ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

- బహుమతులు అందజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు



**చింతకాని మే10 ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు :** మధిర లోని కెవిఆర్ హాస్పిటల్ నందు నవశకం ఆధ్వర్యంలో 2026 ఎస్ఎస్సి ఫలితాలలో 5 మండలాలలో మొదటి మరియు ద్వితీయ స్థానాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ వైద్యులు డా.కోట రాంబాబు హాజరై విద్యార్థులను సన్మానించి వారికి షీల్డ్ ప్రధానం చేశారు. పదవ తరగతి ఫలితాల్లో మారుమూల గ్రామాల విద్యార్థులే అత్యధికంగా ప్రతిభ కనబరిచారు అటువంటి విద్యార్థులను సన్మానించి ప్రోత్సహించడం వల్ల వారు మరింత ప్రకాశవంతమవుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నవ శకం

మిగతా 2 లో...

## తాలు పేరుతో ఎలాంటి కోతలు విధించొద్దు



(మొదటి పేజీ తరువాయి...)

పంపించి ధాన్యం నాణ్యతను పరిశీలిస్తామని తెలిపారు.సాంకేతిక కమిటీ నివేదికలో నాణ్యత ప్రమాణాలు లేవని నిర్ధారణ అయిన పక్షంలో మాత్రమే ధాన్యాన్ని తిరస్కరిస్తామని స్పష్టం చేశారు.రైస్ మిల్లర్లు అందరూ ధాన్యం స్వీకరణలో సహకరించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం కావాలంటే హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయంలో ఇబ్బందులు పడకుండా ప్రతి రైస్ మిల్లర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు,మిల్లర్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నవశకం ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

(మొదటి పేజీ తరువాయి...)

ఫౌండర్ మేకల రమేష్,ఎంఈఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిళ్ళ పాటి పుల్లారావు,ఎర్రుపాలెం అధ్యక్షులు మారబత్తుల మోహన్రావు,మధిర అధ్యక్షులు సురేష్,బోనకల్ అధ్యక్షులు తోటపల్లి సురేష్, చింతకాని అధ్యక్షులు అంబేద్కర్ నాగరాజు, ముదిగొండ అధ్యక్షులు సైదులు,మోహన్, వేల్పుల పవన్, పుల్లారావు,గాంధీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



(మొదటి పేజీ తరువాయి...)

నూతన వధూవరులను ఆశీర్వదించారు. చివరగా గ్రామ దేవాలయంలో జరుగుతున్న జాతరలో భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ కోటేశ్వరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కల్లూరు, చెన్నూరు, తాళ్లూరు వెంకటాపురం గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వడదెబ్బతో వృద్ధురాలి మృతి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన బెజవాడ రాఘవమ్మ (72) వడదెబ్బకు గురై ఆదివారం మృతి చెందారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాఘవమ్మ కుటుంబం పేదరికంలో జీవిస్తూ రేకుల ఇంటిలో నివాసం ఉంటోంది. ఇటీవల మండుతున్న ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో ఆమె వడదెబ్బకు గురైనట్లు తెలిపారు. పరిస్థితి విషమించడంతో ఆమె మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు సమాచారం అందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి భర్తతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

# విద్యా వారోత్సవాలను విజయవంతం చేయండి

- **మండల విద్యాశాఖ అధికారి యన్ రాజేశ్వరరావు**



**సత్తుపల్లి మే10(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన, అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి యన్. రాజేశ్వరరావు తెలిపారు. సోమవారం నుండి 17వ తేదీ వరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంబూరు నందు సమ్మర్ క్యాంపు ప్రారంభించుటతో మొదలుకొని 17 వరకు పాఠశాలల్లో పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడీయల్ క్లాసుల ప్రారంభించుట, బడిబాట కార్యక్రమాలు నిర్వహించుట, పుస్తక ప్రదర్శనలు చేయుట, సర్పంచ్ లకు విద్యా కార్యక్రమాలపై వర్కషాప్, మొదలగు కార్యక్రమాలు నిర్వహించుట జరుగునని తెలిపారు.అన్ని పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచి అందంగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేటి నుండి 25వ తేదీ వరకు పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంబూరు నందు మండలంలోని అన్ని పాఠశాలల ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థులకు ఉదయం 08:00 గంటల నుండి 12:00 గంటల వరకు వేసవి శిబిరం ఏర్పాటు చేయనైనదని తెలిపారు. శిబిరంలో యోగా, ధ్యానం, డ్రాయింగ్, ఇండోర్ గేమ్స్,కంప్యూటర్ విద్య, స్పోకెన్ ఇంగ్లీష్ లాంటి అంశాలను నేర్పడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరగు విద్యార్థులకు స్నాక్స్ అందజేయడం జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఈ క్యాంపుకు పంపించి, సద్వినియోగం చేసుకొని వారి మానసిక వికాసానికి దోహదపడగలరని ఎం.ఈ.ఓ తెలియజేశారు.

## ఎమ్మెల్యేకు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు...

- **కొత్తూరు పాలకవర్గం**



**సత్తుపల్లి మే10(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు మాతృ దినోత్సవ సందర్భంగా,కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని తల్లిలా, ప్రేమతో, బాధ్యతలతో సంరక్షిస్తూ, అటు సమాజ సేవలను ఇటు కుటుంబ బాధ్యత నిర్వహణలోను అంకిత భావంతో పనిచేస్తూ, అభివృద్ధి తో ముందుకు సాగుతూ, సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందే విధంగా పాలన అందిస్తున్న ఆమెకు భగవంతుడు ఇంకా ఓపిక కలుగజేసి మంచి పరిపాలన అందించాలని, మరెందరకో ఆదర్శంగా నిలవాలని, అభినందనలు తెలియజేశారు.

## మల్లు భట్టివిక్రమార్క నందిని వివాహ వార్షికోత్సవ సందర్భంగ నేరడలో రక్త దాన శిబిరం



**చింతకాని మే10 ప్రజాజ్యోతి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని విక్రమార్క వివాహ వార్షికోత్సవ సందర్భంగానే నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ పుట్టిన రోజును పురస్కరించుకొని నేరడ గ్రామ హైస్కూల్ లో తలసేమియా బాధితుల కోసం సికెల్ సెల్ సొసైటీ వారి సహకారంతో రక్త దాన శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన సర్పంచ్ నేతాజీ మాట్లాడుతూ తలసేమియా బాధితులలో బరోసా నింపాల్సిన బాధ్యత అందరి పైన ఉంది అన్నారు ప్రాణాంతక మహమ్మారి తలసేమియాతో పోరాడుతున్న చిన్నారులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు యువత ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు తలసేమియా ఉన్న వారు నెలకు రెండుసార్లు రక్త మార్పిడి చేయించుకోవాల్సి ఉంటుంది అని సామాన్య మధ్య తరగతి వారికి ఇది పెను భారంగా ఉంటుంది అని అన్నారు అందుకే ప్రతి ఒక్కరూ వారికి అండగా నిలబడి బరోసా కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గోపాలరావు,నేరడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మంకెన నాగేశ్వరరావు ఉపసర్పంచ్ కోట బాలయేసు గ్రామ నాయకులు చెవుల తిరుపతి రావు ,లింగబాబు, గోనుగుంట్ల వెంకన్న .గోగుల ఆది, మట్టా రవి వనం పుల్లారావు,కోట ప్రసాద్ పెరిక ప్రవీణ్, బత్తుల రాధ ,గోగుల వెంకట్రావు వెంకన్న, పెరిక ప్రవీణ్, కోట బిచ్చాలు,చిర్రా వెంకట్ ఆమడల వెంకటేష్.షేక్ సుబానీ సొసైటీ డాక్టర్ మరియు స్టాప్ సుమారు 23 మంది కి పైగా రక్తదానం చేసిన యువకులు పాల్గొన్నారు

## మధిర లో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(మొదటి పేజీ తరువాయి...)

కాలు విరిగగా వారిని పరామర్శించారు. అనంతరం శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధ రెడ్డి అన్నయ్య కుమారుడు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, దేవిశెట్టి రంగారావు, టి ఏ సి మెంబెర్స్ ఉమ్మినేని కృష్ణ, అమరవాది సత్యనారాయణ రెడ్డి, దేవరపల్లి అనంతరెడ్డి, శీలం వెంకట్రామిరెడ్డి, కపిలవాయి సత్యనారాయణ రాజు, గోళ్ళ ఉద్దండు, శీలం శ్రీనివాసరెడ్డి, అక్కినపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నేడే కర్నాటి ప్రమాణ స్వీకారం



**బోనకల్, మే 10 (ప్రజా జ్యోతి):** నేడే బోనకల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియమింపబడ్డ మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామ కోటేశ ్వర రావు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు బోనకల్ మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనున్నది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.కావున ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా బోనకల్ కాంగ్రెస్ మండల కమిటీ కోరారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



**కారేపల్లి, మే 10, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం తొడితలగూడెం గ్రామానికి చెందిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు బండారు ప్రభాకర్ యాదవ్ తండ్రి బండారి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఆదివారం ఆయన దశదిన కర్మ కార్యక్రమంలో జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొన్నారు. వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిఅయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బండారు ప్రభాకర్ ను పరామర్శించి వారికి మనో ధైర్యం కల్పించి, ఇంటి యజమాని కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటు అని వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బండారు రాములు, డేగల ఉపేందర్ పుట్టా ఉపేందర్, చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, మేకల మల్లికార్జునరావు, బండారు నాగేశ్వరరావు, బండారు కరుణాకర్ బండారు సుధాకర్, పొదిలిసతీష్, మేడిద మల్లేష్ దుద్దుకూరు చందర్రావు, రాచబంటి వంశీ, బంధువులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి నీ కలిసిన కర్నాటి

- **కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**
- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచనలు**
- **భట్టికి కృతజ్ఞతలు తెలిపిన నూతన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కర్నాటి కోటి**



**బోనకల్, మే 10(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఉప మఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ను ఆదివారం హైదరాబాద్ ప్రజాభవన్ లో బోనకల్ మండల నూతన కాంగ్రెస్ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వర్ రావు ( కోటి) మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పార్టీ బలోపేతం కొరకు అనుసరించాల్సిన అంశాల గురించి డిప్యూటి సీఎం కోటికి దిశ నిర్దేశం చేశారు. పట్టిని కలిసిన వారిలో పిసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మాజీ జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు గాలి దుర్గరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జీ యెర్రంశెట్టి సుబ్బరావు తదితరులు ఉన్నారు.

## వేంసూరు సర్పంచ్ ఫకృద్దీన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన సత్తుపల్లి సింగరేణి ఐ యన్ టీ యు సి



**వేంసూర్ మే 10 ప్రజాజ్యోతి** వేంసూరు యువ సర్పంచ్ ఫకృద్దీన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సింగరేణి సత్తుపల్లి INTUC వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు పాల్గొని సర్పంచ్ ఫకృద్దిన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. యువ నాయకుడిగా గ్రామ అభివృద్ధికి ఫకృద్దిన్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పార్టీ నాయకులు,మట్టా చెన్నరావు, చిరంజీవి, పొట్టికిరణ్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పమ్మి రవి కి ఉద్యోగుల గౌరవ సన్మానం





**ప్రజా జ్యోతి (రిపోర్టర్) ఖమ్మం. మే 10.** జానపద బహుజన యుద్ధనౌక న్యాయవాది పమ్మి రవికి దళిత రత్న అవార్డు పొందిన సందర్భంగా మాదిగ ఉద్యోగులచే గౌరవ సన్మానం జరిగింది. ఆదివారం ఖమ్మం నగరంలోని గొల్లగూడెం రోడ్డు సివి ఆర్ ఫంక్షన్ హాల్ లో మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో అభినందన సత్కారం చేశారు. సభలో పమ్మి రవి చేసిన సామాజిక సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతో చైతన్య పరిచారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దళిత రత్న అవార్డు లో పమ్మి రవి లాంటి వారికి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సన్మాన సభలో గురుప్రసాద్, కోటా రవికుమార్, మోదుగు యాలాద్రి, అయినాల సైదులు, మేళ్లచెరువు బాబు, మురళీ, మందుల రవి, తెల్లూరి యాదగిరి, ఏఎస్ఐ బాబు, హెచ్చు గోపయ్య, వివిధ శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ మాదిగ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్ మంగళగూడెం వారి ద్వారా ఉచిత భోజనం పంపిణీ



**చింతకాని మే10 ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు :**నిరుపేదలైన వారికి ఒక్క పూట ఆకలి తీర్చే ఉచిత ఆహార పంపిణీ కార్యక్రమం ఖమ్మం ప్రాంతంలో రైల్వే స్టేషన్ పరిసరాల లో జరిగినది. సుమారు 70 మందికి ప్రతి నెల ఈ ట్రస్ట్ ద్వారా నిరుపేదలైన వారికి ఒక్క పూట ఆకలి తీర్చడం జరుగుతుంది.దీనికి సహకరించిన వారు కర్నే జ్యోతి కుమార్ పద్మ తార వారి జ్ఞాపకార్థంగా వారి కుమార్తె ప్రతిభ మరియు వారి మనవడు నీల్ కర్నే అను వారి కుటుంబ సభ్యులు వారి ఆర్థికసహాయమును ఈట్రస్ట్ కు పంపించారు ఈ ఆహార పొట్లాల పంపిణీ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సాదిన్ని వీరబాబు ఆనంద్ పాల్, ట్రస్ట్ ట్రెజరర్ మాధవి, పున్న రామారావు,పున్న వెంకటలక్ష్మి తోకల వెంకన్న, తోకల నాగరాజు,రుద్ర రేణుక,తోకల లక్ష్మి, సాదిన్ని పద్మమ్మ, లింగనబోయిన స్వాతి మరియు కొందరు స్త్రీలు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న అకలి అందరి గ్రూప్

- **ఎంతోమందికి భరోసాగా నిలిచిన అకలి అందరి గ్రూప్**



**చింతకాని మే10 ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు :**మన గ్రూప్ 5 వసంతాలు పూర్తి చేసుకుని 6 వ వసంతంలోకి ప్రవేశించిన శుభ సందర్భంగా చినమండవ గ్రామంలో ఈ రోజు గ్రూప్ తరపున సహాయం అందుకున్న బామ్మ జాలా.క్రిస్టియనమ్మ,ఉప సర్పంచ్ తంగిరాల.మాధవి,వార్డ్ మెంబర్ బేబీరాణి,కల్యాణి, భద్రమ్మల చేతుల మీదుగా కేక్ కట్ చేయించడం జరిగింది...ఈ సందర్భంగా "మదర్స్ డే" ను పురస్కరించుకొని మాతృమూర్తులందరికీ గ్రూప్ తరపున శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఎంతోమందికి అకలి అందరి గ్రూప్ తరుపున తనవామతుగా సహాయం చేయడంలో తనదైనా ముద్ర వేసుకున్న గ్రూప్ అకలి అందరి గ్రూప్.ఈ కార్యక్రమాలలో మండేపూడి. మదన్,ఆలేటి.గోపి, పడిశాల.గోపి, పడిశాల.ముత్తారావు, భహాటం.ఫణిరాజు,వనం రాంప్రకాశ్, పోట్ల తేజ, మోచర్ల.సూర్యప్రకాశ్,విజయ్, అనిల్,అచ్చయ్య పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు కొత్త దారి

- **సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్**



**కారేపల్లి, మే 10, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం గాదెపాడు గ్రామపంచాయతీలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన స్మశాన వాటిక పూర్తిగా చెట్లు ,ముళ్ళ పొదలతో నిండి నిరుపయోగంగా మారింది. స్మశాన వాటికకు వెళ్లే మార్గం పూర్తిగా మూసుకుపోవడంతో ఎవరైనా చనిపోయినప్పుడు అంత్యక్రియల సమయంలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం గమనించిన స్థానిక సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ స్పందించి వెంటనే జెసిబి సాయంతో స్మశాన వాటికలో పెరిగిన చెట్లు, ముళ్ళ పొదలను తొలగించి పూర్తిగా శుభ్రపరిచారు. అలాగే అక్కడికి వెళ్ళే దారిని సైతం అందుబాటులోకి తీసుకువచ్చి, ప్రజలు సులభంగా వినియోగించుకునేలా ఏర్పాటు చేశారు. సర్పంచ్ చేపట్టిన ఈ కార్యక్రమం పై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలిపారు.

## అభివృద్ధి చేసే నాయకుడిని ప్రజలు ఎప్పుడూ గుర్తిస్తారు

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నందిని దంపతుల పెళ్లిరోజు వేడుకల్లో చైర్మన్ సుజాత**



**మధిర ప్రజా జ్యోతి** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతుల పెళ్లి రోజు వేడుకను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు ఘనంగా పండుగల నిర్వహించారు.ఆదివారం మధిర మున్సిపాలిటీ ఇల్లెందులపాడులో తమ అభిమాన నాయకుడు భట్టి విక్రమార్క నందిని దంపతుల పెళ్లి రోజు సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత కట్ చేసి మల్లు భట్టి విక్రమార్క దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మధిర నియోజకవర్గ అభివృద్ధికి భట్టి విక్రమార్క అద్భుతమైన కృషి చేస్తున్నారని అన్నారు.అభివృద్ధి చేసే నాయకుడిని ప్రజలు ఎప్పుడూ గుర్తిస్తారు అభినందిస్తారు అన్నారు.భట్టి విక్రమార్క వచ్చిన తర్వాత నియోజకవర్గంలో గణనీయమైన మార్పులు వచ్చాయని, ఆయనకు సాటి ఎవరూ లేరు రారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చావా సత్యనారాయణ,సామినేని రామనాథం, సూర్యదేవర కోటేశ్వరావు, వాసిరెడ్డి నాగేశ్వరావు,తాళ్లూరి రాధా కుమార్,నంద్రు శ్రీను, కంభంపాటి మురళి,చావా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.